94)దేవగాంధారి

ప॥ మేలు లేదు తేలు లేదు మించీ నిదే హరిమాయ । కాలమందే హరి గంటి మొకటే ॥

చ॥ సురలును జీవులే నసురలును జీవులే । ధర నిందు బ్రకృతిభేదమేకాని ।
సురలకు స్వర్గ మసురలకు నరకము । పరగ నీరెంటిగతి పాపపుణ్యములే ॥

చ॥ పొలతులు జీవులే పురుషులు జీవులే । తలప భావభేదములేకాని ।
బలిమి స్వతంత్రము బరతంత్ర మొకరికి । యెలమి నిందులో జెల్లే హీనాధికములే ॥

చ॥ రాజులును జీవులే రాసిబంట్లు జీవులే । వోజతో సంపద చెల్లే దొకటే వేరు ।
సాజపుశ్రీవేంకటేశు శరణ మొక్కటే గతి । బాజు గర్మ మొండొకటి బంధమోక్షములు ॥